పత్రికాప్రకటన కాకినాడ, 20.11.2018

జిల్లాలో రహదారి బద్రతా నియమ నిబంధనలను ఉల్లంఘించే వారిపై చట్టపరమైన కఠిన చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ కార్తికేయ మిశ్రా అధికారులను ఆదేశించారు.

మంగళవారం ఉదయం కలెక్టరేటు కోర్టు హాలులో జిల్లా రహదారి బద్రత కమిటీ సమావేశం జిల్లా కలెక్టర్ కార్తికేయ మిశ్రా అధ్యక్షతన జరిగింది. సమావేశంలో ఆయన మాట్లాడుతూ గత సంవత్సరంతో పోల్చితే ఈ యేడు అక్టోబరు మాసాంతానికి జిల్లాలో రోడ్డు ప్రమాదాలు, వాటిలో మరణించిన, గాయపడిన వారి సంఖ్య తగ్గిందన్నారు. గత సంవతరం అక్టోబరు మాసాంతానికి జరిగినా 2117 రోడ్డు ప్రమాదాలలో 691 మరణాలు, 2423 మందికి గాయాలు సంభవించగా, ఈ యేడు అక్టోబరు నెలాఖరుకు 1176 ప్రమాదాలు జరిగి 657 మరణాలు, 2106 మందికి గాయాలు సంభవించాయన్నారు. ఈ సంవత్సరం రహదారి బద్రతా నిబంధనలను ఉల్లంఘించిన వారిపై మొత్తం 35,569 కేసులు నమోదు చేసి జరిమానాలు విధించడం జరిగిందన్నారు. ఇందులో మద్యం త్రాగి వాహనాలు నడిపినందుకు 420 కేసులు, సరుకుల వాహనాల్లో ప్రజలను తరలిస్తున్నందుకు 333కేసులు, అతివేగంగా వాహనాలు నడిపినందుకు 223కేసులు, సరకు ఓవర్ లోడింగ్‌కు 3190 కేసులు, ప్రయాణీకులను ఓవర్ లోడింగ్ చేసినందుకు 3190 కేసులు, శిరస్త్రాణం ధరించకుండా వాహనాలు నడిపిన వారిపై 6506 కేసులు, సీటు బెల్ట్ పెట్టుకోకుండా నడిపిన వారిపై 2846 లైసెన్స్ లేకుండా వాహనాలు నడిపిన వారిపై 11704 కేసులు, 8 గంటలకు మించి వాహనాలు నడుపుతున్న డ్రైవర్లపై 97 కేసులు, రిఫ్లక్టర్లు వాడనందుకు 8433 కేసులు, వ్యతిరేక దిశలో, రాంగ్ రూట్‌లో వాహనాలు నడిపిన వారిపై 482 కేసులు నమోదు చేయడం జరిగిందన్నారు. పొరుగు జిల్లాలతో పోలిస్తే జిల్లాలో బద్రతా ఉల్లంఘనల కేసుల నమోదు జిల్లాలో తక్కవగా ఉందని, ప్రజల ప్రాణరక్షణే పరమ లక్ష్యంగా నిబంధనలను నిర్మోహమాటంగా, నిష్కర్షగా అమలు పరచాలని, అతిక్రమణలకు పాల్పడే వారిపై కఠినమైన చర్యలు చేపట్టాలని ఆయన అధికారులను ఆదేశించారు. ఇందుకు బుల్లెట్ వాహనాలతో మొబైల్ టీమ్‌ల ఏర్పాటుకు రాజమహేంద్రవరం అర్బన్, జిల్లా ఎస్‌పిలకు 4 లక్షలు చొప్పున నిధులు కేటాయిస్తున్నామని ఆయన తెలిపారు. కాకినాడనగరంలోని స్మార్ట్ రోడ్డు సర్పవరం కూడలికి నాలుగు వైపులా 20 మీటర్ల వరకూ వాహనాల పార్కింగ్ నిషేదించాలి, అతిక్రమిస్తే వెయ్యిరూపాయల పెనాలిటీ విధించాలని ఆదేశించారు. అలాగే ప్రధాన రోడ్లపై విక్రయాలు జరుపుతున్న చిరు వ్యాపారాలను ప్రత్యేకంగా కేటాయించిన వెండింగ్ జోన్‌లకు తరలించాలని ఆదేశించారు. ప్రమాదాల నివారణకు జిల్లాలోని ప్రధాన రహదారులను మరింత సురక్షితంగా తీర్చిదిద్దాలని, రహదారి బద్రతపై మరింత అవగాహన పెంపొందించాలని కోరారు. రహదారి బద్రతపై సర్వోన్నత న్యాయ స్థానం జారీ చేసిన సూచనలను, ఆదేశాలను అందరికీ తెలియజేసి ఖచ్చితంగా అమలు చేయాలని ఆదేశించారు.

జిల్లా ఎస్‌పి విశాల్ గున్నీ మాట్లాడుతూ ఆటోల ఓవర్ లోడింగ్ , సరుకుల వాహనాల్లో ప్రయాణికులను ఎక్కించడం వల్ల, జాతీయ రహదారులపై పార్కింగ్‌కు నిర్ధేశించిన ప్రదేశాలలో కాకుండా రహదార్ల పై వాహనాలు ఆపడం వల్ల ఎక్కవ ప్రమాదాలు జరుగుతున్నాయని వీటిని నియంత్రించాలని సూచించారు. డ్రంకెన్ డ్రైవింగ్ , ఓవర్ స్పీడింగ్ నియంత్రణకు బ్రెత్ ఎనలైజర్లు, స్పీడ్ గన్‌లను ఎక్కవ సంఖ్యలో వినియోగంలోకి తెచ్చామని తెలిపారు. నగరాల్లోని ఫుట్ పాత్ లపై అవరోధంగా ఉన్న ట్రాన్స్‌ఫార్మర్లను తొలగించాలన్నారు. సమావేశంలో వినూత్న రహదారి బద్రతా కార్యక్రమాల ద్వారా జిల్లాలో ప్రమాదాల నివారణకు చేసిన కృషికి ప్రతిష్ఠాత్మక రోడ్డు సేఫ్టీ ఇనిషియేటీవ్స్ అవార్డు అందుకున్న జిల్లా ఎస్‌పి విశాల్ గున్నీని జిల్లా కలెక్టర్, అధికారులు ప్రత్యేకంగా అభినందించారు.

ఈ సమావేశంలో రాజమహేంద్రవరం అర్బన్ ఏఎస్‌పి జె.లతామాధురి, ఉప రవాణా కమీషనర్ వి.సిరిఆనంద్, ఆర్‌టిసి రీజనల్ మేనేజర్ సిహెచ్ .రవికుమార్, ఆర్ అండ్ బి ఎస్ఈ విజయకుమార్ , ఎన్‌హెచ్ ఏఈ వెంకటరమణ, డిఎస్‌పి మురళీమోహన్, సమాచార శాఖ డిడి యం.ఫ్రాన్సిస్, యంవిఐలు నర్సింహారావు, టికెపి రెడ్డి వివిధ సమన్వయ శాఖల అధికారులు పాల్గొన్నారు.

(సమాచార శాఖచే జారీ)